COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 25 నవంబర్, 2020.

## పట్టణ ప్రజలపై భారాలు మోపే ఆర్డినెన్స్,జీవోలను తక్షణం ఉపసంహరించుకోవాలి

మున్సిపల్ చట్టాలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 16 నెంబర్ ఆర్డినెన్సు ప్రజలపై ఆస్థి పన్నులు, నీటి చార్జీలు, డ్రైనేజి ఛార్జీలను భారీగా పెంచే 196, 197, 198 జీవోలను తక్షణమే ఉపసంహరించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు తలవొగ్గి రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి విలువ ఆధారంగా ఆస్తి పన్ను (ఇంటి పన్ను) విధించే రీతిలో చట్టాలను సవరించింది. దీని వలన కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలు, నగర పంచాయితీలలో అనేక రెట్లు ఇంటిపన్నులు పెరుగుతాయి. అంతేకాకుండా ప్రతి సంవత్సరం భూముల విలువలు పెరుగుదలతో పాటు ఇంటి పన్ను పెరుగుతాయి. మంచినీరు, డ్రైనేజీ ఛార్జీలను, చెత్త పన్నులను, యూజర్ చార్జీలను పౌర సదుపాయాల నిర్వహణకు అయ్యే ఖర్చు మొత్తం ప్రజల నుండి రాబట్టే రీతిలో ఆదేశాలు జారీ చేశారు.

దీంతో పౌర సదుపాయాలు వ్యాపార సరుకులుగా మారిపోతాయి. పట్టణ ప్రజలపై తీవ్రమైన భారాలు పడతాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్ నుండి స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాల్సి ఉండగా దానిని గాలికొదిలేసి స్థానిక సంస్థల స్వయం సమృద్ధి పేరుతో పట్టణ ప్రజలపై భారాలు మోపడం శోచనీయం.

స్థానిక సంస్థల స్వయం నిర్ణయాధికారాన్ని దెబ్బతీస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీవోలు, ఆర్డినెన్స్ ద్వారా నిర్ణయాలు గైకొనటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. కరోనా కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఈ క్లిష్ట సమయంలో పట్టణ ప్రజలపై భారాలు వేయడం ఏ మాత్రం సమంజసం కాదు. దీనిపై రాష్ట్రప్రభుత్వం పునరాలోచన చేసి, ప్రజలపై భారాలు పెంచే ఆర్డినెన్సును, జీవోలను ఉపసంహరించుకోవాలి. కేంద్ర ప్రభుత్వ సంస్కరణలకు,రాష్ట్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా నగర, పట్టణ, నగర పంచాయితీలలోని ప్రజలు గళం విప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి